RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 42 | మంగళవారం 9 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## ఢిల్లీలో భారీ ఈదురుగాలులు.. మూడు విమానాల ధ్వంసం..

ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ఆదివారం సాయంత్రం ప్రకృతి ఒక్కసారిగా ప్రకోపించింది. అకస్మాత్తుగా వీచిన బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కారణంగా విమానాశ్రయంలోని స్టెప్స్ లాడర్ వేగంగా విమానాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎయిర్ ఇండియాకు చెందిన మూడు నారోబాడీ (ఎయిర్‌బస్ ఏ320) విమానాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

2



## రాజ్యసభకు టీఎంసీ ఎంపీ రాజీనామా, కేంద్ర మంత్రిని కలిసిన 11 మంది

తృణమూల్ కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు మరింత తీవ్రమయ్యాయి. ఆ పార్టీ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి సోమవారంనాడు రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకుంటున్నట్టు ప్రకటించారు. పార్టీని వీడుతున్నట్టు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి ఆయన లేఖ రాశారు. మరో ఎంపీ కోయల్ మల్లిక్ కూడా తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేయనున్నట్టు ప్రచారం జరుగుతోంది.

2



## భారత్ వద్ద 190 అణ్వా యుధాలు.. పాకిస్థాన్ దగ్గర ఎన్ని ఉన్నాయంటే..

భారతదేశం తన అణ్వాయుధాల నిల్వలను క్రమంగా పెంచుకుంటోంది. ప్రస్తుతం భారత్ వద్ద 190 అణ్వాయుధాలు ఉన్నాయి. భారత్ గతేడాది 180 అణ్వాయుధాలను కలిగి ఉండగా, ఈ ఏడాది మరో పదింటిని జోడించింది.

2



2

## హైదరాబాద్‌లో అదృశ్యమైన బీటెక్ విద్యార్థి మృతి



### మోదీ పాలనలో రాజ్యాంగంపై

# దాడులు పెరిగాయి

- మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడింది
- బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష
- దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంది
- పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయి
- ఎంఎస్ఎంఈ రంగం తీవ్ర సంక్షోభం
- సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలి
- అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే

వివరాలు 2లో

ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ( చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈరోజు (సోమవారం) ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు.




### కేసీఆర్ మాట్లాడిన మాటలే సీఎం

## మాట్లాడారు.. అందులో తప్పేముంది?: యెన్నం



2

బీఆర్ఎస్ పార్టీలోని అగ్రనేతల వైఖరిని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఎండగట్టారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎల్పీ మీడియా హాల్‌లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటారు.. మూసీ అభివృద్ధి వద్దంటారని పేర్కొన్నారు. అసలు ఇలాంటి ప్రతిపక్షాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. మీ భవిష్యత్తు మీకూ అర్థమవుతుందా? అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు.



2

## నాంపల్లి పరిసరాల్లో ట్రాఫిక్ డైవర్షన్: సీపీ సజ్జనార్

### శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో

## ఎబోలా అలర్ట్..



2

**స్క్రీనింగ్ కట్టుదిట్టం: మంత్రి దామోదర్**

ఎబోలాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నామని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఎబోలాపై శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్వైలెన్స్ మరింత కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై 21 రోజుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

### ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్

## నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం: భట్టి విక్రమార్క



2

అంబేడ్కర్ భవన స్థలంలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దీనికోసం రూ.110 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి, మంజూరు చేశామని పేర్కొన్నారు. 12 అంతస్తులో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి కలెక్టర్ ప్రియాంక అలా సందర్శించారు.

## దేశంలో 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు.. హర్దీప్ సింగ్ పురీ

**న్యూఢిల్లీ:**

హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్పటికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని, 30 నుంచి 60 రోజుల వరకూ సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ (ఝుతీసవవజూ ాఱఅస్త్రష్ట్రాబతీఱ) తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.సోమవారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... 'మరో 30 రోజులు హోర్ముజ్ జల సంధి మూతపడే ఉంటే ఏం జరుగుతుంది? దేశీయంగా మనకు తగినన్ని నిల్వలు ఉన్నాయి. 60-60-60 అని చెప్పగలను. అంటే 60 రోజులకు సరిపడా క్రూడాయిల్, నేచురల్ గ్యాస్, ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయి' అని హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. స్వల్పకాలిక అంతరాయాలను భాగస్వామ్య దేశాల సపోర్ట్‌తో అధిగమించేందుకు అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయని అన్నారు.

అన్వేషనేత్రం

# ఢిల్లీలో భారీ ఈదురుగాలులు.. మూడు విమానాల ధ్వంసం..

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ఆదివారం సాయంత్రం ప్రకృతి ఒక్కసారిగా ప్రకోపించింది. అకస్మాత్తుగా వీచిన బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కారణంగా విమానాశ్రయంలోని స్టెప్స్ లాడర్ వేగంగా విమానాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎయిర్ ఇండియాకు చెందిన మూడు నారోబాడీ (ఎయిర్‌బస్ ఏ320) విమానాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే, ఈ ఘటన జరిగిన సమయంలో విమానాల్లో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు.ఆదివారం సాయంత్రం సుమారు 4:40 గంటల ప్రాంతంలో టెర్మినల్-2 సమీపంలోని విమానాల పార్కింగ్ బేల వద్ద ఈ సంఘటన జరిగింది. అంతవరకూ సాధారణంగా ఉన్న వాతావరణం నిమిషాల వ్యవధిలోనే మారిపోయింది. అకస్మాత్తుగా వీచిన భారీ గాలులు, తుపాను దాటికి ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలకు చెందిన స్టెప్స్ లాడర్ విమనాలపైకి దూసుకెళ్లింది. చూస్తుండగానే పార్క్ చేసి ఉన్న ఎయిర్‌బస్ ఏ320 విమానాలను ఢీకొట్టింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రాజ్యసభకు టీఎంసీ ఎంపీ రాజీనామా, కేంద్ర మంత్రిని కలిసిన 11 మంది ఎంపీలు

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు మరింత తీవ్రమయ్యాయి. ఆ పార్టీ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి సోమవారంనాడు రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకుంటున్నట్టు ప్రకటించారు. పార్టీని వీడుతున్నట్టు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి ఆయన లేఖ రాశారు. మరో ఎంపీ కోయల్ మల్లిక్ కూడా తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేయనున్నట్టు ప్రచారం జరుగుతోంది. టీఎంసీ సీనియర్ నేతల్లో ఒకరైన సుఖేందు రాజీనామా అనంతరం ఆ పార్టీలో వేగంగా రాజకీయ సమీకరణలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా సుఖేందును 11 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీలు న్యూఢిల్లీలో కలుసుకున్నారు. టీఎంసీ చీలక వర్గంగా ఏర్పడేందుకు గల అవకాశాలపై ఎంపీలంతా చర్చించినట్టు తెలుస్తోంది. అయితే చర్చలు ఇంకా కొలిక్కి రాలేదని చెబుతున్నారు.

### కేంద్ర మంత్రి, సీఎం సువేందును కలిసిన ఎంపీలు

కాగా, టీఎంసీకి రాజీనామా చేసిన సుఖేందు శేఖర్, మరో 11 మంది టీఎంసీ ఎంపీలు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను న్యూఢిల్లీలో కలుసుకున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సువేందు అధికారి కూడా పాల్గొన్నారని తెలుస్తోంది. హాజరైన 11 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీల్లో హౌరా ఎంపీ ప్రసూన్ బెనర్జీ, బర్ధమాన్ పూర్బ ఎంపీ షర్మిలా సర్కార్, బంకురా ఎంపీ అరూప్ చక్రవర్తి, ఝూగ్రామ్ ఎంపీ కలిపాడా సోరెన్, కూచ్ బెహర్ ఎంపీ జగదీష్ చంద్ర బసునియా, బరాసత్ ఎంపీ కాకోలీ ఘోష్ దస్తిదార్, బరాక్‌పోర్ ఎంపీ పార్థ భౌమిక్, ముథురాపూర్ ఎంపీ బాపి హల్దార్, బీర్భూమ్ ఎంపీ శతాబ్ది రాయ్, బోల్‌పూర్ ఎంపీ అసిత్ కుమర్ మల్, మేదినీపూర్ ఎంపీ జూన్ మలియా ఉన్నారు.

### సుఖేందు ఘాటు లేఖ

పార్టీలో విచ్చలవిడిగా పెరిగిపోయిన అవినీతిని తన రాజీనామా లేఖలో సుఖేందు శేఖర్ ప్రస్తవించారు. మహిళల అణిచివేత, విద్య, ఆరోగ్య సంరక్షణ, పరిశ్రమ, ఉపాధి, శాంతిభద్రతలతో సహా పలురంగాల్లో నెలకొన్ని అరాచకరాన్ని ప్రజలు తిరస్కరించినట్టు పేర్కొన్నారు. బెంగాల్ చరిత్రలో తొలిసారి ఓటర్లుకు బీజేపీకి భారీ విజయాన్ని అందించారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా కొత్త ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించిందన్నారు. ఢిల్లీలో సోమవారంనాడు జరిగిన 'ఇండియా' కూటమి సమావేశంలో మమతాబెనర్జీ పాల్గొన్న సమయంలో ఈ కీలక పరిణామాలు చేటుచేసుకున్నాయి.

# భారత్ వద్ద 190 అణ్వాయుధాలు.. పాకిస్థాన్ దగ్గర ఎన్ని ఉన్నాయంటే..

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

భారతదేశం తన అణ్వాయుధాల నిల్వలను క్రమంగా పెంచుకుంటోంది. ప్రస్తుతం భారత్ వద్ద 190 అణ్వాయుధాలు ఉన్నాయి. భారత్ గతేడాది 180 అణ్వాయుధాలను కలిగి ఉండగా, ఈ ఏడాది మరో పదింటిని జోడించింది. మరోవైపు అణ్వాయుధాల విషయంలో భారత్ కంటే పాకిస్థాన్ వెనుకబడి ఉంది. ప్రస్తుతం పాక్ వద్ద 170 అణ్వాయుధాలు ఉన్నాయి. పాక్ కంటే భారత్ దగ్గర 20 అణ్వాయుధాలు ఎక్కువగా ఉన్నాయి.స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తాజాగా ఈ గణాంకాలను వెల్లడించింది. భారత్ ప్రస్తుతం దీర్ఘశ్రేణి క్షిపణుల అభివృద్ధి, సముద్ర ఆధారిత అణు నిరోధక సామర్థ్యాల విస్తరణ, ఆధునిక డెలివరీ వ్యవస్థలపై దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా అగ్ని-వి, కొత్త తరం క్షిపణి వ్యవస్థలు భారత వ్యూహాత్మక బలాన్ని పెంచుతున్నా యని సిప్రీ పేర్కొంది. ఇక, ప్రపంచంలో అత్యధిక అణ్వాయుధాలున్న దేశాలుగా రష్యా (5420), అమెరికా (5042) తొలి రెండు స్థానాల్లో నిలిచాయని సిప్రీ వెల్లడించింది 2026). ఆ తర్వాతి స్థానంలో చైనా (620) ఉంది. ఇక, ఆ తర్వాత ఫ్రాన్స్ (370), బ్రిటన్ (225), ఇజ్రాయెల్ (90), ఉత్తరకొరియా (60) దేశాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అణ్వాయుధాలను కలిగి ఉన్న దేశాలు 9 ఉన్నాయి. ఈ 9 దేశాల వద్ద మొత్తం 12 వేలకు పైగా అణ్వాయుధాలున్నాయి.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎబోలా అలర్ట్..

హైదరాబాద్,

ఎబోలాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నామని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఎబోలాపై శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్వైలెన్స్ మరింత కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై 21 రోజుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈరోజు (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో ఎబోలా అప్రమత్తతపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఇద్దరు అనుమానితులకు ఎబోలా నెగిటివ్ వచ్చిందని.. మరోసారి నమూనాల కోసం పరీక్ష చేశామని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో ఐసోలేషన్ సదుపాయాలు సిద్ధం చేశామని వెల్లడించారు. ఎబోలా టెస్టింగ్ కిట్లు అందాయని.. పరీక్షలు ప్రారంభించినట్లు సీసీఎంబీ అధికారులు తెలిపారు. తప్పుడు చిరునామాలు ఇచ్చే ప్రయాణికులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి దామోదర్ హెచ్చరించారు. ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ కింద చర్యలు చేపట్టాలని అధికారులను.. మంత్రి ఆదేశించారు. ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి భాషా సిబ్బందిని విమానాశ్రయంలో ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర్ సూచించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ కోసం ఆరోగ్యం -- పోలీసు -- ఎయిర్‌పోర్ట్ శాఖలు సమన్వయం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎబోలా నివారణకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందొద్దని.. అపోహలు నమ్మొద్దని చెప్పారు. కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్ మార్గదర్శకాలతో తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

# మోదీ పాలనలో రాజ్యాంగంపై దాడులు పెరిగాయి

- మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడింది
- బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష
- దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంది
- పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయి
- ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభం
- సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలి
- అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే



ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ( చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈరోజు (సోమవారం) ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (౹ా×=)తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మూడేళ్ల క్రితం ఇండియా కూటమి ఏర్పడిందని, పార్లమె ంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న కూటమి పార్టీలు దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. వారిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ, దీపాంకర్ భట్టాచార్య, మెహబూబా ముఫ్తీ, సుప్రియా సూలే, బ్రివన్ థోల్ తదితరులు ఉన్నారు. అయితే, కీలక భాగస్వాములైన డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నాయి.

# కేసీఆర్ మాట్లాడిన మాటలే సీఎం మాట్లాడారు.. అందులో తప్పేముంది?: యెన్నం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీలోని అగ్రనేతల వైఖరిని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఎండగట్టారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎల్పీ మీడియా హాల్‌లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటారు.. మూసీ అభివృద్ధి వద్దంటారని పేర్కొన్నారు. అసలు ఇలాంటి ప్రతిపక్షాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. మీ భవిష్యత్తు మీకూ అర్థమవుతుందా? అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. అబద్ధాలు ప్రచారం చేసే వారికి గరుడ పురాణంలో శిక్ష ఖరారు చేస్తారన్నారు. హరీశ్ రావు శిక్ష అనుభవించక తప్పదని పేర్కొన్నారు. హెడ్ లైన్స్ కోసం హరీశ్ రావు రాజకీయాలు చేస్తున్నారంటూ ఆయన మండి పడ్డారు.150 మీటర్లకు తుమ్మిడిహెట్టి నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం దానిని పట్టించుకోలేదని ప్రభుత్వ విప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహారాష్ట్ర గవర్నర్‌గా తెలంగాణ బీజేపీ నేత సీహెచ్ విద్యాసాగర్ రావు ఉన్నారని గుర్తు చేశారు. ఆయన్ని కూడా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపయోగించుకోలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో 600 ఎంజీడీ వాటర్ సప్లై హైదరాబాద్ మహానగరానికి ఉందన్నారు.పదేళ్ళలో ఒక్క ఎంజీడీ వాటర్ కూడా హైదరాబాద్‌కు బీఆర్ఎస్ తీసుకు రాలేదని ఆయన చెప్పారు. పాలమూరు - రంగారెడ్డి కెనాల్ నిర్మాణం చేయకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తుందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డీపీఆర్‌లో సగం బడ్జెట్ కూడా ఖర్చు పెట్టకుండా 90 శాతం పనులు చేయడం సాధ్యమా? అని తెలంగాణ ప్రభుత్వ వీప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. భూబకాసురల విష యంలో హైడ్రా.. హిట్లర్ అని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభివర్ణించారు. హిట్లర్ కంటే కఠినంగా ఉంటామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలో వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. ఆ సమయంలో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. నాడు కేసీఆర్ మాట్లాడిన మాటలనే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని స్పష్టం చేశారు. అందులో తప్పేముందంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ప్రశ్నలు సంధిస్తున్న బీఆర్ఎస్ నేతలకు యెన్నం శ్రీనివాస్ రెడ్డి చురకలంటించారు.

# ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం: భట్టి విక్రమార్క

హైదరాబాద్,

అంబేడ్కర్ భవన స్థలంలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దీనికోసం రూ.110 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి, మంజూరు చేశామని పేర్కొన్నారు. 12 అంతస్తులో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈరోజు (సోమవారం) లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా సందర్శించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు.ఈ నాలెడ్జ్ సెంటర్ కోసం ప్రభుత్వం రూ. 110 కోట్లు నిధులు కేటాయించిందని.. అందులో ఈరోజు రూ.50 కోట్లు మంజూరు చేశామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ నాలెడ్జ్ సెంటర్ నిరుపేద విద్యార్థులకు శిక్షణ ఇస్తోందని చెప్పుకొచ్చారు. సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు పది అంతస్తుల వరకు ఈ భవన నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఈ నాలెడ్జ్ సెంటర్‌లో శిక్షణ తరగతులు, డిజిటల్ లైబ్రరీ, వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులతో సెమినార్స్ నిర్వహించి విజ్ఞానాన్ని అందరికీ పంచుతామని వివరించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ నాలెడ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. లోయర్ ట్యాంక్ బండ్ అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్‌తో పాటు నింబోలి అడ్డలోని ఎస్సీ హాస్టల్ ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. దానికి బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌గా నామకరణం చేస్తున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో అదృశ్యమైన బీటెక్ విద్యార్థి మృతి

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి అదృశ్యమైన బీటెక్ విద్యార్థి రాహుల్ ఉదంతం విషాదాంతంగా ముగిసింది. ప్రకాశం జిల్లా సింగరాయకొండ ప్రాంతంలో ఒక బావిలో దూకి అతను ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.సమాచారం ప్రకారం.. జగిత్యాల జిల్లా అయిలాపూర్‌కు చెందిన రాహుల్ హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. ఈ నెల మే 27న కాలేజీ సమీపంలో కొంతమంది సీనియర్ విద్యార్థులు అతడిని ర్యాగింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఆ ఘటన జరిగిన రోజే రాహుల్ కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.విద్యార్థి కోసం పోలీసులు, కుటుంబ సభ్యులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా సింగరాయకొండ సమీపంలో విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. అక్కడ ఓ బావిలో దూకి రాహుల్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ర్యాగింగ్ కారణంగానే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నాంపల్లి పరిసరాల్లో ట్రాఫిక్ డైవర్శన్: సీపీ సజ్జనార్

హైదరాబాద్:

చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేసినట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ రోజు రాత్రి 9 గంటల నుంచి చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్ ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 25 వేల మంది హైదరాబాద్‌కు చేరుకున్నారని వెల్లడించారు.

### భద్రతా ఏర్పాట్లు

చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సీపీ తెలిపారు. భద్రతా చర్యలను గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్ పర్యవేక్షిస్తారని చెప్పారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నామని వెల్లడించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఐదు అంబులెన్సులను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వివిధ భాషల్లో సూచనలు, సమాచారాన్ని అందిస్తున్నామని చెప్పారు.

### రూమర్స్ నమ్మొద్దు

హైదరాబాద్‌లో నివసించే వారు రద్దీని దృష్టిలో ఉంచుకుని వీలైతే రేపు వచ్చి చేప ప్రసాదం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ సరిపడా చేప ప్రసాదం అందుబాటులో ఉందని, ఎలాంటి పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఎన్జీవో సంస్థల వద్ద కూడా పోలీసు భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షీ టీమ్స్, మఫ్టీ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఆరోగ్య అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రత, వైద్య సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో భక్తులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని సీపీ సజ్జనార్ కోరారు.



అన్వేషనేత్రం





నకిరేకల్ నియోజకవర్గం :-

నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో నిర్వహించిన గంగదేవమ్మ తల్లి పండుగ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు..

## డీజీపీ సి.వి.ఆనంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కార్పొరేటర్లు భూక్య సుమన్ గారు, సీసా వెంకటేష్ గౌడ్ గారు.




ఇటీవల తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సి.వి. ఆనంద్ శ్రూా గారిని వారి కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు భూక్య సుమన్ గారు, సీసా వెంకటేష్ గౌడ్ గార్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు..

# ఉప్పల్ డిగ్రీ కాలేజీకి భూమి, నిధులను కేటాయించండి

### సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భూమితో పాటు భవనాల నిర్మాణానికి నిధులను కూడా కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో సీఎం రేవంత్‌రెడ్డి గారి చేతుల మీదుగా ఎంఎంసీ కార్యాలయం, 100 పడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణాలకు భూమి పూజ తర్వాత జరిగిన సభ వేదికపై వజ్రేష్ యాదవ్ గారు,పరమేశ్వర్‌రెడ్డి, రజితాపరమేశ్వర్‌రెడ్డి వినతిపత్రాలను అందచేశారు. ఉప్పల్‌లో డిగ్రీ కళాశాలను ఐదారేళ్ల క్రితమే ఏర్పాటు చేశారన్నారు. కానీ, నేటికి డిగ్రీ కళాశాల పాఠశాల భవనంలోనే నడుస్తుందన్నారు. దీంతో ఉప్పల్ భగాయత్‌లో 5 ఎకరాల స్థలంతో పాటు భవనాల నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారు. తక్షణమే స్థల కేటాయింపు, నిధుల కోసం నివేదికను పంపించాలని అధికారులకు ఆదేశించారు.



## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు హైదరాబాదులోని సచివాలయంలో తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు.





ఈ సమావేశంలో జఖ=జు ఏరియాలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ఏర్పాటుపై సమీక్షించారు. 70 శాతం నిర్మాణ పనులు పూర్తి అయిన టీచింగ్ ఆసుపత్రుల లో ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని చేపట్టిన అన్ని నిర్మాణ పనులను ఏడాది లోపు పూర్తి చేయాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. టీవీవీపీ ఆస్పత్రులలో ఇప్పటికే చేపట్టిన మైనర్, మేజర్ వర్క్స్ లను వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయాలన్నారు. డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (ఐవీజు) పరిధిలో నిర్మాణం అవుతున్న టీచింగ్ ఆసుపత్రుల నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మూడో విడత లో ప్రారంభమైన టీచింగ్ ఆసుపత్రుల నిర్మాణ పనులపై, భూసేకరణ పై చర్చించారు. నర్సింగ్ కాలేజీలు, హాస్టల్స్, టీచింగ్ హాస్పిటల్స్ నిర్మాణ పనులు, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రులు , మాత శిశు సంరక్షణ కేంద్రాలు, క్రిటికల్ కేర్ బ్లాక్స్ ల నిర్మాణ పనుల పురోగతి, సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ఏర్పాటుపై సమీక్షించారు . తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో చేపట్టిన మైనర్, మేజర్ సివిల్ వర్క్స్ తో పాటు ఆస్పత్రుల ఉన్నతీకరణ పై మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల బ్రాండింగ్ పై అధికారులతో చర్చించారు. వీటితోపాటు రాష్ట్రంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ల నిర్మాణాలపై సమగ్ర నివేదికను సమర్పించాలని మంత్రి ఇంజనీరింగ్ , వైద్య శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు, టి జి ఎం ఎస్ ఐ డి సి ఎండి గౌరవ్ ఉప్పల్, చీఫ్ ఇంజనీర్ శశిధర్ , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్‌లో ఖత్రీ భవన్ ఒ వంజరి కుల ఆత్మగౌరవ భవన్ ప్రారంభంబి

### సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి గారు







ఉప్పల్: ఉప్పల్ భగాయత్‌లో ఖత్రీ భవన్ ఒ వంజరి కుల ఆత్మగౌరవ భవన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా రెండు భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారు ,జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ గారు,సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్నారు. కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. సామాజిక న్యాయం, అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖత్రీ, వంజరి కుల సంఘాల పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ

### బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ, జూన్ 8 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మర్రిగూడ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తుల రద్దీతో వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నగర



మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు, స్థానిక కార్పొరేటర్, ఆలయ చైర్మన్ శ్రీమతి గుమ్ముల జానకి మోహన్ రెడ్డి దంపతులు, 14వ వార్డు కార్పొరేటర్ బొజ్జ శంకరయ్య తదితరులు ఆలయాన్ని సందర్శించి రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చి బోనాలు సమర్పిస్తూ అమ్మవారికి భక్తిపూర్వకంగా మొక్కులు చెల్లించుకున్నారు. సంప్రదాయ వాద్యాల నడుమ, భక్తుల జైజైధ్వానాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాస్ రెడ్డి, ఏదుళ్ల మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దోనాల నాగార్జున రెడ్డి, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు గురిజ వెంకన్న గౌడ్, మాలే చంద్రారెడ్డి, గుమ్ముల నాగిరెడ్డి, బొజ్జ చిట్టిబాబు, మర్రి సత్తయ్య, సుంకరబోయిన బాలయ్య, మందడి దామోదర్ రెడ్డి, సుంకరబోయిన రవి, దొండ ముత్తేష్, జేరిపోతుల యాదయ్య, తుమ్మల మసూద్ రెడ్డి, మందడి మధుసూదన్ రెడ్డి, బొజ్జ సుధాకర్, జేరిపోతుల అశోక్, నిదానంపల్లి సాయి, బీపంగి చంటి, తెలుసూరి లింగస్వామి, చిలుముల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# సంక్షోభ సమయం.. క్లీన్ ఎనర్జీయే శరణ్యం





ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ దాడుల ఫలితంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. హర్మూజ్ జలసంధి దిగ్బంధనంతో ఇంధన సరఫరాలకు తీవ్ర ఆటంకాలు తప్పడం లేదు. ఫలితంగా చమురు ధరలు అడ్డూఆపూ లేకుండా పెరిగిపోతున్నాయి. ప్రపంచంలో వాతావరణ మార్పులవల్ల అత్యధికంగా నష్టపోతున్న దేశాలు మరో తీవ్ర సమస్యయిన శిలాజ ఇంధనాల షాక్‌కు గురవుతున్నాయి. ఈ దేశాల ఇంధన దిగుమతుల బిల్లులు భారీగా పెరిగిపోతుండగా క్లీన్ ఎనర్జీ వైపు దృష్టి మళ్లిస్తున్నాయి. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించి పునరుత్పాదక ఇంధన వనరులను అంటే సౌరశక్తి, పవనశక్తి ఉపయోగించడం వైపు నిమగ్నమవుతున్నాయి. భారత్ కూడా క్లీన్ ఎనర్జీ వైపు మొగ్గు చూపుతోంది. ప్రస్తుతం దేశంలో పునరుత్పాదక శక్తి వినియోగం 40% వరకు ఉంటోంది. ఇందులో జలవిద్యుత్ 12 శాతం, సౌర, పవన విద్యుత్ 21 శాతం వరకు వినియోగమవుతున్నాయి. దేశంలో 8.50 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. జనాభా పెరుగుతున్న కొద్దీ ఈ సంఖ్యమారుతుంది. అభివృద్ధికి తగ్గట్టు అవసరాలు పెరుగుతుంటాయి.

విద్యుత్ ఉత్పత్తి కోసం భారత్ శిలాజ ఇంధనాలపై 74 శాతం ఆధారపడి ఉంది. సౌర విద్యుత్ ప్లాంట్లు ఉన్నా వాటి సామర్థ్యం 33 శాతం వరకు ఉండటంతో పవన విద్యుత్ ప్లాంట్లపై ప్రభుత్వం ఆసక్తి చూపిస్తోంది. 2023 జూన్ 30 వరకు దేశంలో వ్యవస్థీకృతమైన పవన విద్యుత్ సామర్థ్యం 43,773 మెగావాట్లు కాగా, 202223 ఆర్థిక సంవత్సరంలో పవనశక్తి నుంచి ఉత్పత్తి అయిన విద్యుత్ 71,814 మిలియన్ యూనిట్ల వరకు ఉంది. పవన విద్యుత్‌ను అత్యధికంగా ఉత్పత్తి చేసిన రాష్ట్రాల్లో మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ ఉన్నాయి. అయితే 2029 30 నాటికి 99,895 మెగావాట్ల పవన విద్యుత్‌ను సాధించాలన్న లక్షంతో ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం 800 కన్నా ఎక్కువ సంఖ్యలో పవన విద్యుత్ ప్లాంట్లు దేశంలో ఉన్నాయి. దేశంలో ఈ రోజు 46 గిగావాట్ పవన విద్యుత్ నెలకొల్పడానికి అవకాశం ఉంది. రానున్న సంవత్సరాల్లో ఈ సంఖ్య పెరుగుతుంది. 1996లో కేవలం 38 మెగావాట్ల వరకు ఉండే పవన విద్యుత్ ఇప్పుడు 46 మెగావాట్ సామర్థ్యానికి చేరుకుందని కేంద్రం పేర్కొంది. ఆఫ్‌షోర్ విండ్ కెపాసిటీని వినియోగించుకోవడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈమేరకు నిధులు అందించి సహకారం మరింత విస్తరింప చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తోంది. ఈ ఆఫ్‌షోర్ విండ్ ప్రాజెక్టులకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీ (ఎన్ఐడబ్లుఇ) గాలి వేగాన్ని లెక్కించే లిడార్స్ అనే పరికరాలను రెండు ట్యుటికోరన్ పోర్టు లోను, మరోటి యుదాన్ గుడి ప్రాంతం లోనూ నెలకొల్పింది. ఆ రీజియన్లలో ఏడాదికి 7 నుంచి 8 నెలల పాటు సెకండ్‌కు 9.5 నుంచి 10 మీటర్ల వేగంతో గాలి వీస్తుందని లిడార్స్ డేటా వెల్లడించింది. ప్రపంచం మొత్తం మీద వ్యవస్థాపిత పవన విద్యుత్‌లో 80 శాతం సామర్థ్యం అమెరికా, భారత్, చైనా, జర్మనీ, డెన్మార్క్, స్పెయిన్ దేశాల భారీ ఆఫ్‌షోర్ విండ్ ఫార్మ్ నుంచే వస్తోంది. గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ స్థాయి పవన విద్యుత్ సామర్థ్యం 1997లో 7.5 గిగావాట్ల నుంచి 2018 నాటికి 564 గిగావాట్ స్థాయికి పెరిగింది. ఇక సౌరశక్తి వినియోగాన్ని పరిశీలిస్తే వాతావరణ మార్పుల వల్ల అత్యధికంగా నష్టపోతున్న దేశాలు సౌరశక్తి వినియోగంలో అమెరికాను ఇప్పటికే అధిగమించాయని గ్లోబల్ ఎనర్జీ థింక్ టాంక్ 'ఎంబర్' నివేదిక వెల్లడించింది. బాల్యం నవ్వితేనే శాంతి వికసిస్తుంది వాతావరణ మార్పుల వల్ల అత్యంత ప్రమాదంలో ఉన్న దేశాల అంతర్జాతీయ భాగస్వామ్యం 'క్లైమేట్ వల్నరబుల్ ఫోరమ్ (సివిఎఫ్) వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి, తక్షణ చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తోంది. దీనికి అనుబంధంగా 'వి 20' అనే ఆర్థిక మంత్రుల సమూహం (సివిఎఫ్ వి 20) వాతావరణ మార్పుల వల్ల కలిగే ఆర్థిక నష్టాలను ఎదుర్కోవడానికి, నిధుల సమీకరణకు కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సివిఎఫ్ వి 20 పరిధిలో వాతావరణ మార్పులకు అత్యంత సున్నితంగా ఉండే 74 దేశాల్లో దాదాపు 46 శాతం దేశాలు విద్యుత్ డిమాండ్‌లో సౌరశక్తి వాటా విషయంలో అమెరికా కంటే ముందున్నాయి. ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా, చిన్నదీవుల దేశాలు ఇవన్నీ ప్రపంచ జనాభాలో ఐదోవంతు అంటే 1.7 బిలియన్ మంది జనాభా కలిగి ఉన్నవి. ప్రపంచ జిడిపిలో 5 శాతం కన్నా తక్కువ ఉన్నవి. అలాగే విద్యుత్ డిమాండ్‌లో కూడా తక్కువ ఉన్నవి. అయినప్పటికీ వికేంద్రీకృత సౌరశక్తిని అలవర్చుకోవడంలో ముందుంటున్నాయి. అంటే సౌరశక్తి వినియోగంలోను, ఎలక్ట్రిక్ టెక్నాలజీలను వినియోగించడంలో ముందుంటున్నాయి. అయినా ఇవి చెప్పుకోతగినంతగా పరిగణించబడడం లేదని నివేదిక పేర్కొనడం గమనార్హం. సివిఎఫ్ పరిధిలోని మొత్తం 10 దేశాల్లో ఎనిమిది దేశాలు 2017 నుంచి సోలార్ వినియోగం ముమ్మరం చేసి ఆమేరకు సోలార్ ప్యానెల్ దిగుమతులను అధికారికంగా రికార్డు అయిన సంస్థాపక సామర్థ్యం కన్నా మూడు రెట్లు ఎక్కువగా దిగుమతి చేసుకుంటుండడం గమనార్హం. దీన్ని బట్టి వికేంద్రీకృత రూఫ్‌టాప్, ఆఫ్‌గ్రిడ్ వ్యవస్థలు వేగంగా విస్తరిస్తున్నట్టు స్పష్టమవుతోంది. ఈ ధోరణి అన్ని రంగాల్లో కనిపిస్తోంది. నమీబియా (35 శాతం), టోగో (18 శాతం) దేశాలు సౌర ఉత్పత్తిలో ముందున్నాయి. నేపాల్ (70 శాతం), శ్రీలంక (64 శాతం) దేశాలు విద్యుత్ వాహనాల వినియోగాన్ని అత్యధికంగా అమలు చేస్తున్నాయి. జోర్డాన్, కర్గిజ్‌స్థాన్ దేశాలు బ్యాటరీ వాహనాల వినియోగాన్ని పెంచుకుంటున్నాయి.

# ఫుడ్ డెలివరీ సంస్థలపై హోటల్ యజమానుల ఉద్యమం

చెన్నై : తమిళనాడులోని హోటళ్ల యజమానులు ఆహార డెలివరీ సంస్థలపై తిరుగుబాటు మొదలుపెట్టారు. పెద్ద కంపెనీ డెలివరీ యాప్‌లకు స్వస్తి పలుకుతున్నారు. రాష్ట్రంలో ఇది ఉద్యమంగా మొదలైందని, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాపితమవుతుందని హోటల్ యజమానుల సంఘాలు ప్రకటిస్తున్నాయి. నామక్కల్ జిల్లాలో మొదలైన ఈ విప్లవం ఇప్పుడు కడలూరు జిల్లాకు వ్యాపించింది. మరిన్ని జిల్లాల్లోని హోటల్ యజమానుల సంఘాలు ఈ విషయమై చర్చలు నిర్వహిస్తున్నాయి.

మా మనుగడకు ఇబ్బంది : హోటల్ యాజమాన్యాలు

జొమాటో, స్విగ్గీ లాంటి ఫుడ్ డెలివరీ యాప్‌లు భారీ మొత్తంలో కమిషన్లు తీసుకుంటాయని హోటల్ యజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. తమ ప్రమేయం లేకుండా ఏకపక్షంగా డిస్కౌంట్లు ఇస్తూ తమ మనుగడకు ఇబ్బందిగా మారుతున్నారని చెబుతున్నాయి. వారి సొంత చూసుకుంటూ హోటళ్ల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, చాలాసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన రావడంలేదని వాపోయాయి. పెద్ద డెలివరీ యాప్‌లు 30-35 శాతం కమిషన్లతో పాటు జీఎస్టీలను తమ నుంచి వసూలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాయి. నగరాలతో పోల్చితే ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో నైపుణ్యమైన వంట మాస్టర్లున్నారని, యజమానులున్నారని సంఘ సభ్యులు చెబుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో పెద్ద డెలివరీ సంస్థల ఒప్పంద పత్రాల్ని చదవకుండానే సంతకాలు చేసేశారని ఆరోపిస్తున్నారు. ఫలితంగా చాలాచోట్ల హోటళ్లు నష్టాలతో నడుస్తూ తప్పనిసరి పరిస్థితుల్లో ఆ డెలివరీ యాప్‌లను బహిష్కరిస్తున్నట్లు వివరించారు.

జారోజ్ వైపు ఆసక్తి

కడలూరు జిల్లా చిదంబరంవాసి రామ్‌ప్రసాద్ రూపొందించిన 'జారోజ్' యాప్ మీద ఇప్పుడు హోటల్ యజమానుల సంఘాలు ఆసక్తి చూపిస్తున్నాయి. నెలకు పెద్ద రెస్టారెంట్లకు రూ.3 వేలు, చిన్న రెస్టారెంట్లకు, బేకరీలకు రూ.1500, దీనికి అదనంగా జీఎస్టీతో వచ్చిన స్థానిక యాప్‌ను వారు ఎంచుకున్నారు. దీంతో గత కొన్ని నెలలుగా 50 ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో 5 వేల హోటళ్ల నుంచి 8 లక్షల మందికి సేవలందిస్తోంది.

ఈ ఉద్యమం మొదట కేరళలో మొదలైంది..

హోటల్ యజమాన్యాలు పెద్ద డెలివరీ యాప్‌లను బహిష్కరించడం ఇదేం తొలిసారి కాదు. కేరళలో ఈ ఉద్యమం మొదలైంది. 2021లో భారీ కమిషన్లను వ్యతిరేకిస్తూ కొచ్చిలోని కొన్ని హోటళ్లు సొంతంగా యాప్‌లను రూపొందించుకున్నాయి. తర్వాత కేరళ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ స్వతహాగా 'రీజోరు' పేరుతో డెలివరీ యాప్‌ను తీసుకొచ్చింది.

### ధరలు తగ్గిస్తున్నాం

ధరలు తగ్గిస్తున్నాం అని నామక్కల్‌లో జారోజ్ యాప్ ప్రారంభ కార్యక్రమంలో స్థానిక హోటల్ యజమానుల సంఘాల సభ్యులు వెల్లడించారు. కమిషన్ కింద రూ.2 నుంచి రూ.30 వేలు పెద్ద డెలివరీ యాప్‌లకు చెల్లించేవాళ్లమని తెలిపారు. ఇప్పుడు 90 శాతం ఆదా అయ్యే మార్గాన్ని ఎంచుకున్నాం అని చెప్పారు. ఆహార ధరలు కూడా తగ్గిస్తున్నామన్నారు. ఇది హోటల్ యజమానులకు, వినియోగదారులకు లాభదాయకంగా ఉందని, అందుకే పెద్ద యాప్‌లను బహిష్కరించాం అని హోటల్ యజమానుల సంఘాల సభ్యులు వివరించారు.

### ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తమవుతుంది

ఈ ఉద్యమం రెండు జిల్లాలకే ఆగిపోవడంలేదనీ, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో చర్చలు నడుస్తున్నాయని, త్వరలో కీలక నిర్ణయం వెలువడుతుంది అని అరుళ్ మురుగన్, కార్యదర్శి, నామక్కల్ హోటల్ యజమానుల సంఘం వెల్లడించింది. హోటల్ యజమానులకు, వినియోగదారులకు నష్టం కలిగించే యాప్‌ల చర్యలను తాము వ్యతిరేకిస్తున్నామని వెంకట సుబ్బు, అధ్యక్షులు, కడలూరు జిల్లా హోటల్ యజమానుల సంఘం స్పష్టం చేసింది.

# దేశవ్యాప్తంగా ఎపిలోనే అత్యధిక పెట్రోల్ ధర ..!

అమరావతి :

దేశంలోని పలు రాష్ట్రాల్లో సోమవారంనాటి పెట్రోల్ ధరలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ రూ.109.46 గా నమోదైంది. ఇది దేశంలోనే అత్యధిక ధర కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం క్రూడాయిల్ కొనుగోళ్లు ఒకే విధంగా ఉన్నప్పటికీ రాష్ట్రాలవారీగా వీటి ధరల్లో ఇంత వ్యత్యాసం ఉండటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ అధిక ధరలకు ప్రధాన కారణాలుగా ఉన్న పెట్రోల్, డీజిల్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నుల స్వరూపం..!

## రాష్ట్రాల వారీగా ధరల్లో వ్యత్యాసానికి కారణాలు

ముడి చమురు కొనుగోలు ధర అంతర్జాతీయ మార్కెట్ పై, డాలర్‌తో రూపాయి మారకం విలువపై ఆధారపడి ఉన్నప్పటికీ తుది వినియోగదారునికి చేరే పెట్రోల్ ధర రాష్ట్రాలవారీగా గణనీయంగా మారుతోంది. పెట్రోల్, డీజిల్‌ను వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) పరిధి నుంచి మినహాయించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్)ను విధిస్తున్నాయి. ఈ వ్యాట్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అధిక వ్యాట్ విధించడం వల్ల ఇక్కడ పెట్రోల్ ధర దేశంలోనే అత్యధికంగా ఉంది. తెలంగాణ, కేరళ, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా వ్యాట్ అధికంగా ఉండటం వల్ల పెట్రోల్ ధరలు భగ్గుమంటున్నాయి.

## కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా

కేంద్ర ప్రభుత్వం గతంలో పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర వ్యాట్‌ను తగ్గించలేదు. దీని ఫలితంగా కేంద్రం ఇచ్చిన తగ్గింపు ప్రయోజనం వాహనదారులకు పూర్తి స్థాయిలో అందడం లేదు. చమురు రిఫైనరీల నుంచి పెట్రోల్, డీజిల్ రవాణా చేసే దూరాన్ని బట్టి ఖర్చులు కూడా ధరను ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ ప్రధాన వ్యత్యాసానికి కారణం రాష్ట్రాల పన్ను విధానాలేనని తెలుస్తుంది. డీలర్ల కమిషన్ కూడా తుది ధరలో భాగమే. ఇది రిఫైనరీల నుంచి డీలర్లకు ఇంధనాన్ని సరఫరా చేసినందుకుగాను చమురు కంపెనీలు చెల్లిస్తాయి.

## పన్నుల స్వరూపం

పెట్రోల్ తుది ధరలో దాదాపు 50 శాతం నుంచి 60 శాతం వరకు పన్నుల రూపంలోనే ఉంటుంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వం విధించే పన్నులు

కేంద్ర ప్రభుత్వం లీటరు పెట్రోల్ పై ఒక నిర్ణీత మొత్తం (ఫిక్స్‌డ్ అమౌంట్) లో ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్రం తన ఖజానాకు జమ చేసుకుంటుంది. సెస్, స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ పేరుతో కూడా కేంద్రం పన్నులను విధిస్తుంది. వీటిలో చాలా వరకు రాష్ట్రాలతో పంచుకోకుండా కేంద్రమే తీసుకుంటోంది.

రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులు

రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ పై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ను విధిస్తున్నాయి. ముఖ్యంగా ఇది డీలర్లకు అమ్మే ధర, కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకం, డీలర్ కమిషన్‌తో సహా మొత్తం ధరపై విధిస్తారు. దీని కారణంగా ఇంధనం బేస్ ధర పెరిగితే, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కూడా పెరుగుతుంది.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ఇండియా, చైనా మధ్య ఇండిగో డైరెక్ట్ విమానాలు

### నవంబర్ 10 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ :




ఇండియా, చైనా మధ్య డైరెక్ట్ విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో వెల్లడించింది. నవంబర్ 10 నుంచి ఢిల్లీ, గ్వాంగ్‌జౌ మధ్య రోజువారి విమాన సేవలను అందుబాటులోకి తెస్తోన్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఎయిర్‌బస్ ఎ320 విమానాలను ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. కరోనా, ఆ తర్వాత డోక్లామ్ ఆందోళనల సమయంలో ఇరు దేశాల మధ్య డైరెక్ట్ విమానయాన సేవలు పూర్తిగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రధాని మోడీ చైనా పర్యాటన తర్వాత ఇరు దేశాల విదేశాంగ మంత్రిత్వ శాఖలు విమాన సేవల పునరుద్ధరణకు సానుకూల నిర్ణయాన్ని తీసుకున్నాయి.

# రూ.999తో జావాయెజ్డీ ప్రీ బుకింగ్

ముంబయి : ప్రీమియం బైకుల తయారీ కంపెనీ జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ ప్రస్తుత పండగ సీజన్‌లో రూ.999తోనే తమ మోటార్ సైకిళ్లను ప్రీబుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. జావా లేదా యెజ్డీ మోటార్ సైకిల్‌ను తమ వెబ్‌సైట్‌లో ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. 350 సిసి లోపు ఎనిమిది పెర్ఫార్మెన్స్ క్లాసిక్ మోటార్ సైకిల్స్‌పై జిఎస్‌టిని తగ్గించినట్లు జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శరద్ అగర్వాల్ తెలిపారు. జిఎస్‌టి సవరణ తర్వాత తమ బైకుల ధరలు రూ.1.5 లక్షల నుంచి ప్రారంభవుతున్నాయన్నారు. వీటిపై నాలుగు సంవత్సరాలు లేదా 50వేల కిలోమీటర్ల వరకు వారంటీని అందిస్తున్నామన్నారు.

# పెద్ది సినిమా చూసిన తర్వాత నా మనసు చెప్పిన మాట...



నా భారతదేశ కుటుంబ సభ్యులారా...
ఈ రోజు నేను మాట్లాడుతున్నది ఒక సినిమా గురించి కాదు...ఒక దేశం మరిచిపోయిన గ్రామాల గురించి...ఒక తల్లి దాచుకున్న కన్నీటి గురించి...ఒక తండ్రి మౌనంగా మోసిన బాధ గురించి...ఒక పేద విద్యార్థి పాతిపెట్టుకున్న కలల గురించి..."పెద్ది" సినిమా చూస్తున్నప్పుడు...నా పక్కన కూర్చున్నవారు ప్రేక్షకులు కావచ్చు...కానీ నేను మాత్రం ప్రేక్షకుడిని కాలేకపోయాను...ఎందుకంటే తెరపై కనిపించింది కథ కాదు...నా ఊరు కనిపించింది...నా ప్రజలు ...
నా బాల్యం కనిపించింది...నా తల్లి కనిపించింది...ఒక సన్నివేశంలో గ్రామం రోడ్డు కోసం ఎదురుచూస్తుంటే...నా గుండె ఒక్కసారిగా ఆగిపోయినట్టు అనిపించింది...
ఎందుకంటే...ఇది సినిమా ఊహ కాదు...మన దేశంలోని వేల గ్రామాల నిజం...ఇంకా ఈ దేశంలో...అంబులెన్స్ రాక చనిపోయిన మనుషులు ఉన్నారు...రోడ్డు లేక ప్రసవ వేదనలో ప్రాణాలు కోల్పోయిన తల్లులు ఉన్నారు..చదువు కోసం కిలోమీటర్లు నడిచి అలసిపోయిన పిల్లలు ఉన్నారు...పంట పండించి అప్పులే మిగిల్చుకున్న రైతులు ఉన్నారు...
మిత్రులారా..వాళ్లు గణాంకాలు కాదు...వాళ్లు మనుషులు...వాళ్లకు కూడా కలలు ఉన్నాయి...
వాళ్లకు కూడా ఆశలు ఉన్నాయి...వాళ్లకు కూడా జీవించే హక్కు ఉంది...కానీ వారి కన్నీరు వార్త కాదు...వారి చావు చర్చ కాదు...వారి బాధ రాజకీయాలకే పరిమితం అవుతోంది...
"పెద్ది" సినిమా నాకు ఒక ప్రశ్న వేసింది...దేశం ముందుకు వెళ్తోంది అంటున్నాం...అయితే గ్రామం ఎందుకు వెనుకబడుతోంది?దేశం అభివృద్ధి చెందుతోంది అంటున్నాం...
అయితే రైతు ఎందుకు ఏడుస్తున్నాడు?దేశం ప్రపంచానికి ఆదర్శం అంటున్నాం...అయితే ఒక తల్లి ఆసుపత్రికి చేరుకోలేక ఎందుకు ప్రాణం కోల్పోతోంది?ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది ?లేక మనమందరమా?మిత్రులారా...
సినిమా అయిపోయాక అందరూ చప్పట్లు కొడతారు...కానీ ఆ గ్రామం బాధ మాత్రం థియేటర్ బయట కూడా అలాగే ఉంటుంది..ఆ తల్లి కన్నీరు అలాగే ఉంటుంది...ఆ రైతు నిట్టూర్పు అలాగే ఉంటుంది...ఆ విద్యార్థి కల అలాగే అసంపూర్తిగా ఉంటుంది...అందుకే "పెద్ది" సినిమా ఒక సినిమా కాదు...ఇది గ్రామీణ భారతదేశం రాసిన ఫిర్యాదు పత్రం...ఇది పేదల కన్నీటితో రాసిన చరిత్ర..ఇది పాలకుల మనసాక్షికి వేసిన ప్రశ్న...ఈ రోజు నేను ప్రతి యువకుడిని అడుగుతున్నాను..నీ ఊరి కోసం నువ్వు ఏమి చేశావు?నీ గ్రామం కోసం నువ్వు ఎప్పుడు నిలబడతావు?నీ తల్లి నడిచిన మట్టి రోడ్డు కోసం నువ్వు ఎప్పుడు పోరాడతావు?నీ తండ్రి చెమటతో నిలిచిన నేల కోసం నువ్వు ఎప్పుడు గళం విప్పుతావు?
చివరిగా...ఈ రాత్రి ఇంటికి వెళ్లాక...నీ అమ్మను చూడు...ఆమె కళ్లలోని ప్రేమను కాదు...ఆమె దాచుకున్న బాధను చూడు.నీ నాన్నను చూడు...ఆయన చిరునవ్వును కాదు...ఆయన మింగేసుకున్న కన్నీళ్లను చూడు...అప్పుడు నీకు అర్థమవుతుంది..."పెద్ది" సినిమా ఎందుకు కేవలం వినోదం కాదో...ఎందుకు ఒక ఉద్యమమో...ఎందుకు ఒక బాధ్యతో...ఎందుకు ఒక గ్రామం గుండె చప్పుడు అనో...నా హృదయం నుండి వచ్చిన ఒక్క మాట...గ్రామం ఏడుస్తుంటే దేశం గొప్పదని చెప్పుకోవడానికి నాకు సిగ్గుగా ఉంది...ఒక తల్లి కన్నీరు ఆరనంత వరకు అభివృద్ధి పూర్తి కాలేదు...ఒక రైతు తలెత్తి నవ్వనంత వరకు స్వాతంత్ర్యం సంపూర్ణం కాలేదు...ఒక పేద విద్యార్థి తన కలను నెరవేర్చనంత వరకు భారతదేశం విజయం సాధించలేదు...అదే "పెద్ది" సినిమా నాకు నేర్పిన గొప్ప పాఠం.
జై భీమ్!
జై భారత్!
మేడి పాపన్న మాదిగ
రాష్ట్ర అధ్యక్షులు, ఎంఆర్పీఎస్





పాలకుర్తి మండల కేంద్రంలో శ్రీ దుర్గా (ఎూ) గౌతమికి చెందిన మహిళ శక్తి సేవా కేంద్రాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి గారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని తెలిపారు. మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తున్నాయని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలు తమ ప్రతిభను నిరూపించుకొని కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషించాలని సూచించారు..మహిళ శక్తి సేవా కేంద్రం ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని, స్వయం సమృద్ధి దిశగా ఇది ఒక మంచి అడుగని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. అనంతరం కేంద్రాన్ని పరిశీలించి నిర్వాహకులను అభినందించారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేయాలి

## నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తప్పవు : మంత్రి పొన్నం ప్రభాకర్





హైదరాబాద్:.

రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సెక్రటేరియట్ లో రవాణా శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఓవర్‌లోడింగ్ చేస్తున్న వాహనాలు, త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనాలను అవసరమైతే సీజ్ చేయాలని ఆదేశించారు.చెక్‌పోస్టులు రద్దు చేసిన సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేసిన మంత్రి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందిని మరింత సమర్థవంతంగా వినియోగించి తనిఖీలను పెంచాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాల వారీగా 10 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, రాష్ట్ర స్థాయిలో 2 స్పెషల్ స్క్వాడ్‌లను తనిఖీలు ముమ్మరం చేయనున్నాయి.విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్న మంత్రి, విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులు, మినీ వ్యాన్‌లకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులు నడుపుతున్న విద్యాసంస్థల యాజమాన్యాలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాలు రాష్ట్రంలో పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే వాహనాలను సీజ్ చేయాలని పేర్కొన్నారు.అలాగే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్లీపర్ బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించవద్దని, ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.సమీక్షా సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్, జెటిసి చంద్రశేఖర్ గౌడ్,డిటిసి రవీందర్ కుమార్, వెంకట రమణ, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలువురి నాయకులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ ఎమ్మెల్యే గారు





చిట్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోకల దేవదాసు గారు మరియు కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయ చైర్మన్ మారగోని అంజయ్య గారి జన్మదినం సందర్భంగా శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నకిరేకల్ పట్టణానికి చెందిన బాబా గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు..





ఈరోజు తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్ 6వ వార్డ్ వాస్తవ్యులు ఎర్ర రాజు జన్మదిన సందర్భంగా (తొర్రూర్ మాజీ సర్పంచ్) 6వ వార్డ్ కౌన్సిలర్ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీమతి శ్రీ పెదగాని కళావతి సోమన్న దంపతులు ఎర్ర రాజును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవదేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా తనయందు ఉంటాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాజు మిత్రులు యాకన్న ఆర్య మరియు మధు తదితరులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



ఈరోజు కాచిగూడ హాస్టల్ సందర్శనకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, మరియు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గార్ల ముందు కాచిగూడ హాస్టల్ పూర్వ విద్యార్థుల ఆవేదనను నేను మనందరి తరపున తెలియజేశాను...
కాచిగూడ హాస్టల్ నూతన భవన నిర్మాణానికి 50 కోట్ల తో...
ఆరు అంతస్తులుగా నిర్మించాలని కోరాను...
సానుకూలంగా స్పందించిన శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు వెంటనే 50 కోట్ల బడ్జెట్తో 6 అంతస్తులుగా పనులు ప్రారంభించామని అధికారులను ఆదేశించారు.
మనం పోరాటం ఫలించింది
మన అందరి తరపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.
మీ
డా. రుద్రవరం లింగస్వామి
కాచిగూడ హాస్టల్ పూర్వ విద్యార్థి
రూమ్ నెంబర్ 34.



నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన వీూ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారుఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి, యువత క్రీడలను ప్రోత్సహిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..





అన్వేషణనేత్రం

# ప్రతి నెల 9న ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ జిల్లా క్యాంపులు

## హైరిస్క్ గర్భాలపై ప్రత్యేక దృష్టి

## డిఎంహెచ్ఓ పెండం వెంకటరమణ




**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ : 08 (అన్వేషనేత్రం):**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ప్రతి నెల 9వ తేదిన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. పెండెం వెంకట రమణ తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ప్రధానంగా హైరిస్క్ గర్భాలను ముందుగానే గుర్తించి, తగిన వైద్య పరీక్షలు, చికిత్స, పర్యవేక్షణ అందించడం. రక్తపోటు, రక్తహీనత, మధుమేహం వంటి పరీక్షలు చేసి అవసరమైన వైద్య సలహాలు, మందులు ఇవ్వడం. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది తమ పరిధిలో గర్భిణీలను గుర్తించి పీఎం ఎస్ఎంఎస్ సేవలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలి. ముఖ్యంగా 2వ, 3వ త్రైమాసికంలో ఉన్న గర్భిణీలు తప్పనిసరిగా సమీప ప్రభుత్వ ఆరోగ్య సంస్థను సంప్రదించి ఉచిత వైద్య సేవలు పొందాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత గర్భిణీ సేవలను సద్వినియోగం చేసుకొని తల్లి, శిశు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డిఎంహెచ్ఓ కోరారు.

# తెలంగాణ విద్యాశాఖ కీలక నిర్ణయం




.జూన్ 12కు బదులుగా జూన్ 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం..
.ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ స్కూళ్లకు వర్తింపువరుస సెలవుల నేపథ్యంలో నిర్ణయం.
.జూలై 11 రెండో శనివారం పాఠశాలలు యధావిధిగా నిర్వహణ..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# తుంగతుర్తి శాసనసభ్యులు గౌ శ్రీ మందుల సామేలు

గారి తేది: 09.06.2026 మంగళ వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.

1. ఉదయం 10:30 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ గారి కార్యాలయంలో జరిగే యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి దిశ సమావేశంలో పాల్గొంటారు.
2. సాయంత్రం 4.00 గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని =ఖా~ఖా/జ ఫంక్షన్ హాల్ తిరుమలగిరి నందు తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో 2025-26 సం.నకు 10వ, తరగతి పరీక్షల యందు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని ,విద్యార్థులను అభినందిస్తూ సత్కరించే కార్యక్రమంలో పాల్గొంటారు.

ఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబందిత అధికారులు, గ్రామ సర్పంచులు, మండలపార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ూాూజూ చైర్మన్లు ,డైరెక్టర్లు, సేవాదళ్,×చీఖజ,చీూఖ×సోషల్ మీడియా , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వీ=ూ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, శాఖ గ్రంధాలయం చైర్మన్ లు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణిలో 77 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.







సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 43 దరఖాస్తులు, డిడబ్ల్యూఓ 4, డీపీఓ 3, మున్సిపాలిటీ 3 మిగిలిన 24 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొత్తం 77 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ పి డి సన్యాసయ, డిఎంహెచ్ఓ వెంకటరమణ, పిడి హౌసింగ్ సిద్ధార్థ్, సిపిఓ కిషన్ నాయక్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్ , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు ఇతర జిల్లా అధికారులు తదితరులు హాజరైనారు.

# వి.బి.జి. రామ్‌జీ పథకాన్ని రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలి

**జూన్ 12న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 20వ జిల్లా మహాసభలు**

**నల్లగొండ,జూన్ 8 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా అమలు చేస్తున్న వి.బి.జి. రామ్‌జీ పథకాన్ని రద్దు చేసి, పాత ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్గొండ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రదేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 20వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీల వేతనాలను పెంచాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూలీ రేట్ల పెంపుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా సాధించిన ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఎరువుల ధరలను పెంచడం ద్వారా రైతులపై అదనపు భారం మోపుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూలీ రేట్ల పెంపుపై ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులు మరింత కష్టతరమవుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో యాంత్రీకరణ పెరగడంతో వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని తెలిపారు. దీంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 12న తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లిలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 20వ జిల్లా మహాసభల్లో వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీల సమస్యలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. మహాసభలను విజయవంతం చేయడానికి ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కరపత్ర ప్రచార కార్యక్రమంలో సీనియర్ మేట్ పెరిక స్వాతి, పబ్బిళ్ల లక్ష్మమ్మ, పాలడుగు బిక్షపమ్మ, పెరిక కళావతి, అనసూయమ్మ, చంద్రకళ, వెంకటయ్య, రాములు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

## ఈ నెల 10 న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నా లను జయప్రదం చేయండి

**సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపు**

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :08 (అన్వేషనేత్రం):**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ కార్యకర్తలు రాజీలేని పోరాటం కొనసాగించాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు సోమవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం (ధర్మభిక్షం) భవన్ లో జరిగిన ఆ పార్టీ జిల్లా కార్యవర్గం మరియు కౌన్సిల్ సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..... ఇటీవల కాలంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని గ్యాస్ పై ఇప్పటికే 89 రూపాయలు ధర పెంచారని పెట్రోలు, డీజిల్ పై లీటరుకు పది రూపాయలు పెంచారని పైగా దీనికి ముగింపు లేకుండా పోయిందని అంతు పంతు లేకుండా ధరలు పెంచుకుంటూ సామాన్యుడి, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచారని పైగా దేశం కోసం ధర్మం కోసం అంటూ పిచ్చికూతలు కూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.






అందువల్ల ఈ నెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయశీ ముందు వేలాదిమంది సిపిఐ పార్టీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అలాగే ఈనెల 23...24తేదీల్లో సూర్యపేట జిల్లా స్థాయి ముఖ్య నాయకులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని ఆగస్టు 6 నుంచి 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించనున్నామని సెప్టెంబర్ 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..... జూన్ మరియు జూలై నెలలో అఖిల భారత యువజన సమాఖ్య, జాతీయ మహిళా సమాఖ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్య,, గిరిజన సమాఖ్య, మరియు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా మహాసభలు నిర్వహించనున్నామని ఈ నెలాఖరుకు సభ్యత్వంలో పూర్తి చేసి శాఖ మండలం మహాసభలు పూర్తిచేసి ఆయా ప్రజా సంఘాల జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి పోకల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, ధూళిపాళ ధనుంజయ నాయుడు, యల్లంల యాదగిరి, బద్దం కృష్ణారెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, దేవవరం మల్లీశ్వరి, బూర వెంకటేశ్వర్లు, ఎస్ కే సాయబెల్లి, అనంతుల మల్లీశ్వరి, ఖమ్మంపాటి రాము, కొండ కోటయ్య, రెమిడాల రాజు, ఉత్పతల కోటమ్మ చిలకరాజు శ్రీను, ఏడెల్లి శ్రీకాంత్, పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లను కాపాడండి.. తెలంగాణ అభివృద్ధిని నిలబెట్టండి: బీఏఐ

**జూన్ 18న 'చలో హైదరాబాద్'కు పిలుపు**

**నల్లగొండ,జూన్ 8 (అన్వేషణ నేత్రం ప్రతినిధి):**

బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ) ఆధ్వర్యంలో జూన్ 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నల్లగొండలో సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీఏఐ ఆల్ ఇండియా మాజీ అధ్యక్షుడు ఎస్.ఎస్.రెడ్డి, ఆల్ ఇండియా మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు డి.వి.ఎన్.రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి. హెచ్.శ్రీనివాసరావు, రాష్ట్ర ఖజాంచి జి.సంతోష్‌రెడ్డి, నల్లగొండ సెంటర్ చైర్మన్ వి.శ్రీనివాస్‌రెడ్డి, తొలి నల్లగొండ సెంటర్ చైర్మన్ ఎస్.కృష్ణారావుతో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1941లో స్థాపితమైన బీఏఐ దేశంలోని అత్యంత పురాతన, ప్రతిష్ఠాత్మక నిర్మాణ రంగ సంస్థలలో ఒకటిగా గత 85 ఏళ్లుగా కాంట్రాక్టర్ల హక్కుల పరిరక్షణ, నిర్మాణ రంగాభివృద్ధి, దేశ మౌలిక సదుపాయాల విస్తరణకు విశేష సేవలు అందిస్తోందన్నారు.రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఇంజినీరింగ్ శాఖల పరిధిలో డ్రెయినేజీ పనుల నుంచి భారీ సాగునీటి ప్రాజెక్టుల వరకు చేపడుతున్న కాంట్రాక్టర్లు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి బిల్లుల చెల్లింపుల్లో నెలకొన్న జాప్యం, చెల్లింపులపై స్పష్టత లేకపోవడం వల్ల కాంట్రాక్టర్లు, వారి కుటుంబాలు ఇబ్బందుల్లో






ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.20 వేల కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ, వాటిని ఎలాంటి సిఫార్సులు, ప్రభావాలు లేదా వివక్షకు తావులేకుండా సీనియారిటీ ప్రాతిపదికన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'ముందు వచ్చిన బిల్లుకు ముందే చెల్లింపు' అనే విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులను తాము అర్థం చేసుకుంటున్నప్పటికీ, ప్రజా ప్రయోజనాలు మరియు రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అత్యవసర, ప్రాధాన్య పనులను కొనసాగించాలని సూచించారు. అదే సమయంలో ప్రస్తుతం అమలు చేయడం సాధ్యం కాని లేదా ప్రాధాన్యం లేని పనులను తాత్కాలికంగా నిలిపివేసి, వాటికి సంబంధించిన కాంట్రాక్టర్ల డిపాజిట్లు, సెక్యూరిటీ డిపాజిట్లు, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. బిల్లుల చెల్లింపుల ఆలస్యం కారణంగా కేవలం కాంట్రాక్టర్లు మాత్రమే కాకుండా ఉద్యోగులు, ఇంజినీర్లు, కార్మికులు, సరఫరాదారులు, వారి కుటుంబాలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఇది లక్షలాది కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన అంశమని తెలిపారు. "మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు. తెలంగాణ అభివృద్ధికి భాగస్వాములం. రహదారులు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి పథకాలు తదితర మౌలిక సదుపాయాల నిర్మాణంలో కాంట్రాక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులను పారదర్శకంగా, క్రమ సంఖ్య ప్రకారం విడుదల చేసి నిర్మాణ రంగాన్ని, తద్వారా తెలంగాణ అభివృద్ధిని కాపాడాలి" అని నాయకులు కోరారు. అనంతరం జూన్ 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టర్లు, నిర్మాణ రంగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై శిక్షణ









**నకిరేకల్,జూన్ 8 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ాజూవఎఞుశ్రీ ×త్వఅంఱజవ =వజఱంఱశీఅ - ూ×=) కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరుకాగా, నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పున్న కైలాష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బూత్ లెవెల్ ఏజెంట్లకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు బూత్ స్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్ ఇన్‌చార్జి ఎండి నోమన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా

## రాష్ట్ర చరిత్రలో శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయం-- ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను విస్మరించొద్దు

## తెలంగాణ సమాజంలో శ్రీకాంతాచారి చిరంజీవి

## తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ

**నల్లగొండ, జూన్ 8 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండి సమాజ అభ్యున్నతి కోసం ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన ఆమెకు విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన తన కుమారుడు దివంగత కాసోజు శ్రీకాంతాచారి త్యాగం రాష్ట్ర చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలను ఎప్పటికీ మరవకూడదన్నారు. రాష్ట్ర సాధన కోసం తన కుమారుడు చేసిన త్యాగం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని భావోద్వేగానికి లోనయ్యారు. విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం అవసరమైతే ప్రభుత్వంతో పోరాడేందుకైనా సిద్ధమేనని, కార్పొరేషన్ ఏర్పాటు దిశగా కృషి కొనసాగిస్తానని తెలిపారు. తనను గౌరవిస్తూ అభినందన సభ నిర్వహించిన విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అద్దంకి లక్ష్మయ్య ఆమెకు సన్మాన పత్రాన్ని అందజేశారు. సభ ప్రారంభంలో విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోట సోము మాట్లాడుతూ, సంస్థ స్థాపన లక్ష్యాలు, చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన కాసోజు శంకరమ్మను సన్మానించడం తమకు గర్వకారణమని అన్నారు. సంస్థ జిల్లా అధ్యక్షుడు దాసోజు యాదగిరి చారి మాట్లాడుతూ, నిరుపేద విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు విద్యా సహాయం అందించడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. వివాహాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయపడే లక్ష్యంతో ప్రతి సంవత్సరం వధూవరుల పరిచయ వేదికను నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి సమాజానికి తోడ్పాటునందిస్తామని పేర్కొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు కాసోజు విశ్వనాథం, కొల్లోజు సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం అధ్యక్షుడు కూరెళ్ల రమణాచారి తదితరులు ప్రసంగించారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పీఏ మధుసూదన్ రెడ్డిలు సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులతో కలిసి కాసోజు శంకరమ్మను గజమాలతో ఘనంగా సన్మానించారు.





## ఉత్సాహభరితంగా సాగిన వధూవరుల పరిచయ వేదిక

విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండలో ఆదివారం నిర్వహించిన విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి తల్లిదండ్రులు తమ పిల్లలతో హాజరై ఫోటోలు, వివరాలతో నమోదు చేసుకున్నారు. అనంతరం వేదికపై వధూవరుల ఫోటోలు, బయోడేటాలను ప్రదర్శిస్తూ వారి వివరాలను తెలియజేశారు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ వివాహ పరిచయ వేదిక కన్వీనర్ పర్వతం నరేంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంస్థ కోశాధికారి తరునోజు భీష్మాచార్య, మహిళా కార్యదర్శి పర్వతం శోభారాణి, విశ్రాంత అటవీశాఖ అధికారి ఎన్.వి. రఘువీర్ ప్రతాప్, కంచనపల్లి షణ్ముఖాచారి, గౌరవాధ్యక్షులు శ్రీపాద కృష్ణమాచారి, మాజీ గౌరవాధ్యక్షులు కొండోజు కృష్ణమాచారి, ప్రచార కార్యదర్శి బొడ్డుపల్లి రామకృష్ణ, దాసోజు బ్రహ్మాచారి, కటకం వెంకటాచారి, కాసోజు శంకరాచారి, మనుమయ సంఘం పట్టణ మాజీ అధ్యక్షుడు సొల్లేటి రమేష్, చోల్లేటి కొండయ్య, రథం వెంకటరత్నం, పోలోజు శ్రీనివాసాచారి, బౌరోజు రాఘవాచారి, సొల్లేటి వెంకటాచారి, ఉమారాణి, కూరెళ్ల రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాకు వ్య. కా. సం మద్దతు




**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 08 (అన్వేషనేత్రం):**

అధిక ధరల పెరుగుదలను నిరసిస్తూ ఈనెల 10వ తేదీన కలెక్టర్ల కార్యాలయాల ముందు జరిగే ధర్నాలకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తన సంపూర్ణ మద్దతునిస్తుందని ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు సోమవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కాంపాటి వెంకటయ్య తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కేవలం మూడు నెలల వ్యవధిలో డోమెస్టిక్ సిలిండర్ 89 రూపాయల ధర పెరిగిందని, కమర్షియల్ సిలిండర్ ధర 2000 రూపాయల వరకు పెరిగిందని పెట్రోల్ లీటరుకు పది రూపాయలు డీజిల్ లీటర్లకు పది రూపాయలు పెంచి సామాన్య మానవులు బ్రతుకు చిద్రం చేసిన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాస్వామ్యక వాదులు తీవ్రంగా ఖండించాలని, రైతు పండించిన వరి ధాన్యానికి క్వింటాల్ కు కేవలం 72 రూపాయలు మాత్రమే మద్దతు ధరపెంచి రైతులు వాడే ఎరువులపై బస్తా ఒక్కింటికి 700 నుంచి 1000 రూపాయలు పెంచడం చూస్తుంటే వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు అనేక కుట్రలు పన్నుతోందని రోజుకు రెండుసార్లు ఉపాధి పనిలో పాల్గొనాల్సిన రావడం రోజుకు రెండుసార్లు ఫోటో దిగాల్సి రావడం చూస్తుంటే పథకాలు ఎత్తి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సర్వసిద్ధంగా ఉన్నదని అర్థమవుతుందని అన్నారు కాక్రోచ్ జనతా పార్టీకి వస్తున్న స్పందన చూస్తుంటే క్షేత్రస్థాయిలో బిజెపి ప్రభుత్వం పై ఎంత వ్యతిరేకత ఉన్నదో అర్థమవుతుందని నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ విషయంలో ప్రభుత్వ అనుసరించిన విధానాన్ని ఖండిస్తూ దేశవ్యాప్తంగా లక్షలాదిమంది యువకులు బిజెపి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకోరుతూ ఇటీవల జంతర్ మంతర్ వద్ద జరిగినధర్నా లో సీపీఐ అనుబంధ సంఘాలైన మహిళా సమాఖ్య యువజన సమాఖ్య విద్యార్థి సమాఖ్యలు పాల్గొన్నాయని అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు ప్రజా సంఘాలుగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

# ప్రజాస్వామ్య బలోపేతంలో జర్నలిస్టుల పాత్ర కీలకం





**మిర్యాలగూడ,జూన్ 8 (అన్వేషనేత్రం ప్రతినిధి )**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయు) అనుబంధ జిల్లా నూతన కార్యవర్గాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడలోని ఎన్ఎస్‌పీ అతిథి గృహంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కలిమెల నాగయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి ఎండి అస్లాం, ప్రెస్ క్లబ్ కోశాధికారి పుప్పాల యాదగిరి, ప్రచార కార్యదర్శి నాగాచారిలను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ రాజు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసి సమాజానికి తెలియజేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్, జర్నలిస్టులు కిషోర్, సుమన్, వేణుగోపాల్ రెడ్డి, రమేష్, బాలాజీ రావు, రామకృష్ణ, హరీష్, దైద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు లాభసాటి పంటలపై అవగాహన కల్పించాలి.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 08 (అన్వేషనేత్రం):**

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకే 'ప్రజా పాలన ప్రగతి నివేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సూర్యాపేట మండలం రామన్నగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగానే 99 రోజుల పాటు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలనలో భాగంగా అధికారులు నేరుగా ప్రజల వద్దకే వెళ్లి, వారి సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

**వరికి ప్రత్యామ్నాయంగా లాభసాటి పంటలు**

ప్రస్తుత సీజన్‌లో మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు సాంప్రదాయ వరి సాగుకు ప్రత్యామ్నాయంగా లాభసాటిగా ఉండే ఇతర పంటలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలంలో ఎల్నీనో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని గుర్తుచేశారు. వర్షాలు సకాలంలో పడకపోతే, వరి పంట చేతికొచ్చే సమయానికి ఆశించిన దిగుబడి రాక రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నష్టాలను నివారించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా.. విడతల వారీగా ఎలాంటి ప్రత్యామ్నాయ పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో వ్యవసాయ అధికారులు రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితాలో



పేరు నమోదు కోసం తమ ఇళ్లకు వచ్చే బీఎల్‌ఓల దగ్గర ఎన్యుమరేషన్ ఫామ్ పూర్తి చేసి అందించాలని కోరారు. అలాగే, పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం అందడం ఎంతో కీలకమని, ఆ దిశగా తల్లిదండ్రులు, అధికారులు కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో రామన్నగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచి, ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

**ఈ నెల 25 లోపు బిల్లులు సమర్పించాలి**

గ్రామంలోని వార్డుల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ఈ నెల 25వ తేదీ లోపు సబ్మిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, ఎంపీడీవో బాలకృష్ణ, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ గ్రీవెన్స్ లో ఫిర్యాదులపై తక్షణ చర్యలు

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :08 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి ని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.





అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# వైభవ్‌కు ఎక్కడ బంతి వేయాలో కూడా అర్థం కాలేదు

## సన్‌రైజర్స్ స్టార్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్




సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 2026 నుంచి బయటకు రావడానికి ఏకైక కారణం వైభవ్ సూర్యవంశీ. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో వైభవ్ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులతో ఊచకోత కోశాడు. అయితే, ఆ రోజు బౌలర్లకు వైభవ్‌కు ఎక్కడ బంతి వేయాలో కూడా అర్థం కాలేదని.. అలాంటి ఆటను తానెప్పుడూ చూడలేదంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్ ఓ పోడ్‌కాస్ట్‌లో చెప్పాడు. ఐపీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. ముఖ్యంగా ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కి కాళ రాత్రి మిగిల్చాడు. ఆ రాత్రి సూర్యవంశీ బాదే బాదుడుకు బంతి ఎక్కడ వేయాలో కూడా బౌలర్లకు అర్థం కాలేదని సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ప్లేయర్ మళ్లీ గుర్తు తెచ్చుకున్నాడు. 15 ఏళ్ల ఈ బుడ్డోడు క్రికెట్ చరిత్రలో గుర్తుండిపోయే ఇన్నింగ్స్‌లు ఆడాడు. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ – రాజస్థాన్ రాయల్స్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేశాడు. ఐపీఎల్ ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు బ్రేక్ చేస్తారని అందరూ ఊహించారు. వైభవ్ విధ్వంసానికి సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంటిదారి పట్టాల్సి వచ్చింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగి క్వాలిఫయర్ 2లో కూడా వైభవ్ 96 పరుగులతో రాణించడం విశేషం. అయితే, సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 12 సిక్సర్లు బాదిన వైభవ్ బౌలర్లకు చుక్కలు చూయించాడని సన్‌రైజర్స్ ప్లేయర్ లియామ్ లివింగ్‌స్టోన్ అన్నాడు. తన కెరీర్‌లో ఏడు ఐపీఎల్ సీజన్‌లు ఆడానని.. ఎంతో మంది మంచి ప్లేయర్లను చూశానని.. కానీ ఇలాంటి ప్లేయర్‌ను మాత్రం చూడలేదంటూ ఓ పోడ్‌కాస్ట్‌లో షాకింగ్‌గా చెప్పాడు. “నా కెరీర్‌లో ఇలాంటోడిని చూడలేదు. ఏడు సీజన్‌లుగా నేను ఐపీఎల్‌లోనే ఉన్నాను. నేను ఎంతో మంది మంచి ప్లేయర్లతో ఆడాను, కానీ ఇలాంటి ఆటగాడిని మాత్రం చూడలేదు. అతడు బంతిని కొట్టే విధానమే వేరు, చాలా క్లీన్‌గా షాట్లు ఆడతాడు. నిజం చెప్పాలంటే అతడు బంతిని రాంగ్‌గా ఆడటం చాలా అరుదనే చెప్పొచ్చు. టోర్నమెంట్ మొత్తం చూసినా మిస్ హిట్ చేసిన సందర్భాలు దాదాపు లేవు.

మొదటి సారి మేము బౌన్సర్‌తో అతడిని ఔట్ చేశాం. తొలి బంతికే అతడు బంతిని నేరుగా గాల్లోకి లేపాడు. కానీ, టోర్నమెంట్ ప్రారంభం నుంచి చివరి వరకు అతని ఆటలో వచ్చిన మార్పు చాలా అద్భుతం. మేము బౌన్సర్ వేస్తే థర్డ్ మ్యాన్ మీదుగా బౌండరీ కొట్టేవాడు. ఈ వైపు బంతి వేస్తే అటు కొట్టేవాడు. ఫుల్ లెంగ్త్ వేస్తే మరో వైపు పంపేవాడు. లో ఫుల్‌టాస్ వేస్తే కూడా గ్యాప్‌ల్లోకి పంపించేవాడు. అప్పుడు మాకు ఎక్కడ బౌలింగ్ చేయాలి అనేది ఒక్క నిమిషం అర్థం కాలేదు” అంటూ లియామ్ లివింగ్‌స్టోన్ స్టిక్ టు క్రికెట్ పోడ్‌కాస్ట్‌లో అన్నాడు. వైభవ్ సూర్యవంశీ 776 పరుగులతో ఐపీఎల్ 2026 సీజన్‌లో అత్యధిక పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు.




# వైభవ్ పై మనసుపారేసుకున్న రిద్ధిమా పాఠక్

ఐపీఎల్ సమరంలో వీరోచితమైన ఆట తీరు ప్రదర్శించి వరల్డ్ వైడ్‌గా ఫేమస్ అయిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తన నిర్భయమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. వైభవ్ సాధించిన విజయాలు దేశీయంగా, అంతర్జాతీయంగా అన్నిచోట్లా ప్రశంసలు అందుకుంటున్నాయి. ఇటీవల, 2026 ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ నిలిచాడు.రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన వైభవ్ 16 మ్యాచ్‌లలో ఐదు అర్ధశతకాలు, ఒక శతకంతో సహా 776 పరుగులు సాధించాడు. స్పోర్ట్స్ యాంకర్ రిద్ధిమా పాఠక్ వైభవ్ అద్భుత ప్రదర్శనను ప్రశంసిస్తూ, అతడిని బీహార్ అతిపెద్ద బ్రాండ్ అంబాసిడర్ అని అభివర్ణించారు. దీనికి సంబంధిన వీడియోని కూడా ఇన్‌స్టాలో పోస్ట్ చేయడంతో వైరల్ అవుతోంది.వైభవ్ సూర్యవంశీ బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా తాజ్‌పూర్ గ్రామానికి చెందినవాడు. అతను బీహార్ తరఫున దేశీయ క్రికెట్ ఆడతాడు. అయితే ఈసారి ఐపీఎల్‌లో తన విజృంభణ చూపించడంతో పిల్లాడు కాస్తా క్రికెట్ పిడుగు అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. క్రికెట్ లెడెండ్స్, సెలబ్రిటీలు సైతం ఈ కుర్రాడి ఆటతీరు, రికార్డులు బద్దలు కొట్టడంపై స్పందించారు. బీహార్‌కు అంతర్జాతీయంగా కీర్తిని తెచ్చిపెట్టిన వైభవ్ గురించి తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో రిద్ధిమా పాఠక్ ఇంట్రెస్టింగ్ కామెంట్ చేశారు. చిన్నప్పుడు స్కూల్లోనూ, కాలేజీలోనూ ‘మీరు ఎక్కడి నుండి వచ్చారు?’ అని మమ్మల్ని అడిగినప్పుడు, మేము బీహార్ వాసులమని చెప్పడానికి సంకోచించేవాళ్ళమని కాని ఇప్పుడు గర్వంగా ఉందని చెప్పుకొచ్చింది. ఎందుకంటే లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్‌కు అలాంటి ఇమేజ్ ఏదీ ఇవ్వలేదు. కానీ ఆ తర్వాత రెండు అద్భుతమైన విషయాలు జరిగాయి. మొదటిది మహేంద్ర సింగ్ ధోని, రెండవది, ‘గ్యాంగ్స్ ఆఫ్ వాస్సేపూర్’ సినిమా. ఈ రెండూ బీహారీలలో కొంత ఉత్సాహాన్ని నింపాయి.కానీ దీని వల్ల వచ్చిన మంచి ప్రచారం మొత్తం బీహార్ నుండి విడిపోయి కొత్త రాష్ట్రంగా ఏర్పడిన జార్ఖండ్‌కు చేరిందని పాఠక్ తెలిపారు. అయితే ఇప్పుడు ముందుకు వచ్చిన వ్యక్తి వైభవ్ సూర్యవంశీ. అతను పూర్తిస్థాయి బీహారీ.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# త్వరలోనే ఇరుముడి థీమ్ సాంగ్ విడుదల

మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఇరుముడి' నుంచి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చేసింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి ఒక ప్రత్యేకమైన సాంగ్ అప్‌డేట్‌ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా అభిమానుల నుంచి వస్తున్న భారీ రిక్వెస్ట్‌లను పరిగణనలోకి తీసుకుని, ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ 'ఇరుముడి' థీమ్ సాంగ్‌ను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ పాట 'విల్లాది వీరుడు వీర మణికంఠుడు' అనే పవర్‌ఫుల్ అయ్యప్ప స్వామి భక్తి గీతంగా ఉండబోతోందని తెలుస్తుంది.



# పెద్ది థియేటర్‌లో ఉపాసన హంగామా

తన ఆటలతో అభిమానులకు ఫుల్ ట్రీట్ ఇచ్చాడు రామ్ చరణ్. ఆయన హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' థియేటర్‌లలో సందడి చేస్తోంది. ఈ చిత్రం ప్రీమియర్స్‌లో రామ్ చరణ్ భార్య ఉపాసన ఎంజాయ్ చేశారు. హైదరాబాద్ బాలానగర్‌లో స్పెషల్ స్క్రీనింగ్‌కు వచ్చిన ఉపాసన , అభిమానుల మధ్య సినిమా చూసి వారిలో ఉత్సాహం నింపారు. రామ్ చరణ్ ఎంట్రీ సమయంలో పేపర్‌లు ఎగరేసి జోష్ పెంచారు. ఫ్యాన్స్‌తో పాటు ఆమె కూడా ఉత్సాహంగా అరుస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇక పెద్ది హిట్ టాక్ రావడంతో థియేటర్‌ల వద్ద పండగ వాతావారణం నెలకొంది. రామ్ చరణ్ నటనను ప్రశంసిస్తూ సెలబ్రిటీలు పోస్ట్‌లు పెడుతున్నారు. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందంటూ అభినందిస్తున్నారు.




# ప్రశాంత్ నీల్‌కు ఎన్టీఆర్ బర్త్‌డే విషెస్

ఇండియన్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ నీల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని, అలాగే వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే డ్రాగన్ సినిమాను గుర్తుచేస్తూ.. ఎన్టీఆర్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌లో ఎన్టీఆర్ స్పందిస్తూ.. ‘పుట్టినరోజు శుభాకాంక్షలు డైరెక్టర్ గారూ.. మీరు చెప్పే కథలంత గొప్పగా ఈ ఏడాది మీకు సాగాలని కోరుకుంటున్నాను. మన కాంబినేషన్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం, మన భవిష్యత్తు ప్రయాణం కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను ప్రశాంత్ అంటూ ఎన్టీఆర్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ప్రశాంత్ నీల్‌ను ఉద్దేశించి ఎన్టీఆర్ కన్నడ పదం 'అవరే' (గారూ) అని సంబోధించడం ఇరు భాషల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి ఇండస్ట్రీ హిట్ చిత్రాలతో సంచలనం సృష్టించిన ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోయే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం జూన్ 11న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434